# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 30 జూన్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 330




2లో

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువు పొడిగింపు


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# హెరిటేజ్ సిటీగా వరంగల్



## వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయండి
## ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు
## వరంగల్ పర్యటనలో అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

**వరంగల్:** వరంగల్ అభివృద్ధికి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ఆయన నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దటానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలని, దానికి అవసరమైన నిధుల వివరాలు ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. హైవేలను

అనుసంధానిస్తూ వరంగల్ ఔటర్ రింగ్‌రోడ్డు ఉండేలా చూడాలన్నారు. ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్ పార్కును అనుసంధానించాలని చెప్పారు. స్మార్ట్‌సిటీలో భాగంగా భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి చేయాలని, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన.. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో పాటు సీఎస్ శాంతికుమారి,డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు.

భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



2లో

కొండగట్టును దర్శించుకున్న

## పవన్ కళ్యాణ్

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటి సిఎం

దారిపొడవునా అభిమానుల నీరాజనాలు



2లో

## చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన

వరద ఉధృతికి కొట్టుకు పోయిన ట్యాంక్

ట్యాంక్‌తో సహ కొట్టుకు పోయిన ఐదుగురు జవాన్లు

ఆకస్మిక వరదలే కారణమని రక్షణ శాఖ వెల్లడి

తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన రాజ్‌నాథ్ సింగ్

## మహిళలకు ఆర్థికచేయూత

గ్రామాల్లో మీ సేవ కేంద్రాల అప్పగింత

శిక్షణతో పాటు, రుణ మంజూరుకు కసరత్తు

## కాంగ్రెస్ సీనియర్ నేత డిఎస్ కన్నుమూత

కాంగ్రెస్ సీనియర్ నేత డిఎస్ కన్నుమూత

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

నిజామాబాద్‌కు భౌతిక కాయం తరలింపు

నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

డీఎస్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



2లో



2లో

## కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

12 వరకు జ్యుడిషియల్ కస్టడీ

## మొదలైన అమర్‌నాథ్ యాత్ర

భారీగా భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభం



2లో

## విజయవాడ-జగదల్‌పూర్ హైవేలో మార్పులు

రహదారుల నిర్మాణానికి పలు ప్రతిపాదనలు: తుమ్మల



**ఖమ్మం:** విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రహదారుల నిర్మాణంలో కేంద్రానికి పలు ప్రతిపాదనలు పెట్టినట్లు చెప్పారు. 'ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తునందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరాం. ఖమ్మం చుట్టూ రింగ్‌రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశాం. గత ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేక రింగ్‌రోడ్డును పక్కన పెట్టేసింది. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం వరకు.. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకి ప్రతిపాదనలు పంపించాం' అని మంత్రి తెలిపారు. కోదాడ-ఖమ్మం మధ్య రూ.1.039 కోట్లతో నిర్మించిన 32 కి.మీ రహదారి ఆగస్టు 30 కల్లా అందుబాటులోకి వస్తుందన్నారు. ఖమ్మం-కొరివి మధ్య రూ.445 కోట్లతో 37 కి.మీ రహదారి నిర్మాణానికి గతంలోనే అనుమతులిచ్చామని తెలిపారు. దీని నిర్మాణానికి మరో రెండేళ్లు పడుతుందని వెల్లడించారు.




2లో

## అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదు

జార్ఖండ్‌లో పూర్తిగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయం

మాజీ సిఎం హేమంత్ సోరెన్ జోస్యం

## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు



2లో




# కేజ్రీవాల్‌కు మరోమారు షాక్



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీ, ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్లైంది. కేజ్రీవాల్‌ని మరి కాసేపట్లో తీహార్ జైలుకు తరలించనున్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్‌కి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు.

## కొండగట్టును దర్శించుకున్న పవన్ కళ్యాణ్



కొండగట్టు: ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి తరలివచ్చారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరిన పవన్‌కు.. మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో.. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

## చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన



లద్దాఖ్: చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా–చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.

లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలో నీటి ఉధృతి పెరిగి టీ–72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయారు. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్ల కోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు

రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఐదుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు. ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. దేశం కోసం మన సైనికుల అపార సేవను ఎప్పటికీ మర్చిపోలేం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుందని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత డిఎస్ కన్నుమూత



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్.. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు తుదిశ్వాస విడిచారు.దీంతో బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన స్వగృహానికి భౌతికకాయాన్ని తరలించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నిజామాబాద్ పట్టణానికి తరలిస్తారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన సొంత నియోజకవర్గమైన ఇందూరు పట్టణంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులు కూడా వెల్లడించారు.

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న ఆయన కుమారుడు, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకున్నారు. అనంతరం డీఎస్ భౌతిక కాయాన్ని ప్రజలు, అభిమానుల సందర్శనార్థం నిజామాబాద్‌కు తరలించున్నారు. డీఎస్ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తంచేశారు. మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఎస్ భౌతికకాయానికి నివాళులర్పించారు. బిఆర్ఎస్ నేత కెటిఆర్, తదితరులు డిఎస్ ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదు



**రాంచీ:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోతుందని ఝార్ఖండ్ ముక్తి మోర్చ నేత, మాజీ సీఎం హేమంత్ సోరెన్ జోస్యం చెప్పారు. శనివారం ఝార్ఖండ్ రాజధాని రాంచీలో తన పార్టీ మద్దతుదారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ సీఎం హేమంత్ సోరెన్ మాట్లాడుతూ.. తమపై కుట్ర పన్నిన వారికి తగిన విధంగా సమాధానం చెబుదామని తన మద్దతుదారులకు ఆయన పిలుపు నిచ్చారు. బీజేపీని శవపేటికలో పెట్టి.. పుడ్చి పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. భారతదేశంలో సామాజిక నిర్మాణాన్ని నాశనం చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందన్నారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు గమనించారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అయితే ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ పగటి కలలు కంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని అదివాసీ ముఖ్యమంత్రులను రబ్బర్ స్టాంపులుగా మార్చిందని ఆయన మండిపడ్డారు.

జార్ఖండ్ అసెంబ్లీకి ఎన్నికలు అనుకున్న సమయం కంటే ముందే నిర్వహించనున్నారని చెప్పారు. అందుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకు తాము సిద్ధంగా ఉన్నామని హేమంత్ సోరెన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మనీ లాండరింగ్ కేసులో బీర్సా ముండా జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కొన్ని గంటలకే హేమంత్ సోరెన్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఆ రాష్ట్రంలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

మరోవైపు ఈ ఏడాది జనవరి 5వ తేదీన భూ కుంభకోణం కేసులో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో జేఎంఎం నేత, మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో దాదాపు 5 నెలలుగా ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఆ క్రమంలో పలుమార్లు తనకు మధ్యంతర బెయిల్ మంజురు చేయాలంటూ పలు కోర్టులను ఆయన ఆశ్రయించారు. కానీ ఆయనకు బెయిల్ మాత్రం లభించలేదు. అయితే ఝార్ఖండ్ హైకోర్ట్ హేమంత్ సోరెన్‌కు శుక్రవారం ఉదయం బెయిల్ మంజూరు చేసింది. దీంతో నిన్న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఇంకోవైపు ఝార్ఖండ్‌లో మొత్తం 18 లోక్‌సభ స్థానాలున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు గెలుచుకోంది. సోరెన్ పార్టీ జేఎంఎం మూడు ఎంపీ స్థానాలు, కాంగ్రెస్ రెండు, ఏజేఎస్‌యూ ఒక్క ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరలో హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు జరగనున్న సంగతి తెలిసిందే.

## మొదలైన అమర్‌నాథ్ యాత్ర



**జమ్ము:** భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్ నాథ్ యాత్ర శనివారం మొదలయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున్న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 48 కిమీ. నున్వాన్–పహల్గామ్ మార్గం, 14 కిమీ. బల్తాల్ మార్గం గుండా యాత్రికుల మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాలల్లోని యాత్రికుల బ్యాచ్ లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు. జమ్మూలోని భగవతి నగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 భక్తుల మొదటి బ్యాచ్కు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులు ఉన్న రెండో బ్యాచ్ ను కూడా భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి పంపారు. భక్తుల రక్షణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో–టిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు. ఇదిలావుండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పవిత్ర యాత్రకు ఉపక్రమించిన యాత్రికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుడి ఆశీస్సులతో భక్తులందరూ వర్ధిల్లాలని కోరారు.

## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం



**హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సాయిచంద్‌కు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ఆటాపాటా తీసుకొచ్చిన చైతన్యం అంతాఇంతా కాదు. పాట లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. అయితే ఆ ఉద్యమానికే గొంతుకగా నిలిచిందో స్వరం. తెలంగాణ పల్లెలను ఏకం చేసి ఉద్యమం వైపు మళ్లించిన 'ధూం ధాం'లో గర్జించిందీ ఆ స్వరమే. పదునైన ఆ కంఠం ఓ ఉప్పెనగా మారి పరమశివున్నే ప్రశ్నించింది. గజ్జె కట్టి ఆడిపాడి.. ఢిల్లీ పీఠాన్నే కదిలించింది. ఆ స్వరం ఎవరిదో కాదు, మలి దశ ఉద్యమంలో నాలుగున్నర కోట్ల ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించిన సాయిచంద్‌ది. విద్యార్థి ఉద్యమమైనా, సామాజిక చైతన్య వేదిక అయినా, మలి దశ ఉద్యమమైనా.. వేదిక ఏదైనా సరే పాటే సాయిచంద్ ఆయుధం. ఆయన పాటందుకుంటే ప్రత్యర్థుల గుండెల్లో ప్రశ్నల సునామీ పుట్టేది. 'మేం చెప్పులు కుట్టనిదే మీ కాలు బయటకెళ్లదు.. మా డప్పులు లేనిది మీ శవం కాటికెళ్లదు.. ఎవ్వడు జెప్పిండుర మేం తక్కువ జాతోల్లం

అని' అంటూ సమాజంలో జరుగుతున్న దురాచారాలపై ఆయుధం ఎక్కుపెట్టిన సాయిచంద్ సామాజిక చైతన్యాన్ని రగిలించారు. అంతేకాదు, 'రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీకు తెలవదురా' అంటూ నాడు ఉద్యమంలో ఆయన పాడిన పాట యావత్ తెలంగాణను ఉద్యమం దిశగా నడిపించింది. నాడు ఉద్యమ రథసారథి కేసీఆర్ ఎక్కడికెళ్లినా అక్కడికి సాయిచంద్ వెళ్లేవారు. ధూం ధాంలో కాలికి గజ్జె కట్టి ఆడిపాడే సాయిచంద్ అందరిలో తన ఆటపాటతో ఉద్యమ కాంక్షను రగిలించేవారు. అతడు పాట పాడితే సబ్బండవర్గాలు లయబద్ధంగా ఆడేవి. అతడు గజ్జె కట్టి ఆడితే ముల్లోకాలు ఊగేవి. అతడి గొంతులో అంతటి మాధుర్యం ఉండేది. అతని ఆటలో ఎంతటి మహత్తు ఉందో తెలియదు కానీ, ఊరూవాడా సయ్యాటలాడేవి. ధూం ధాం, అలయ్ బలయ్.. వేదిక ఏదైనా ఉండనీ, అక్కడ సాయిచంద్ ఉండాల్సిందే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తనదైన శైలిలో పాట ద్వారా ప్రజలకు చాటిచెప్పిన సాయిచంద్.. తెలంగాణ ఎందుకు రావాలో ఘంటాపథంగా వివరించేవారు.

# కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్:** కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెలతో పీసీ ఘోష్ కమిషన్ గడువు పూర్తికానుంది. విచారణ కొనసాగుతోన్న నేపథ్యంలో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది.

కమిషన్ ముందు విచారణకు హాజరైన ప్రాజెక్టుకు సంబంధించిన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సీఈలు, ఇతర ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను

పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన విచారణ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. దీంతో గురువారం వరకు 60 మంది సీల్డ్ కవర్లలో అఫిడవిట్లు దాఖలు చేసినట్లు తెలిసింది.


# మహిళలకు ఆర్థికచేయూత

**హైదరాబాద్:** స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ సేవ, మీ సేవ పేరుతో కేంద్రాలను మంజూరు చేస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రజలకు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ సేవలు అందడంతో పాటు వాటి నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు కూడా ఆర్థికంగా లాభం పొందనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 4525 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. అయితే వీటిలో మూడు వేల వరకు పట్టణ, నగర ప్రాంతాల్లోనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఉన్నాయి. పన్నెండు వేలకుపైగా పంచాయతీలు ఉంటే.. వెయ్యి గ్రామాల్లోనే మీ సేవ కేంద్రాలున్నాయి. ఈ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్న పనులకు కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు వీటిని కేటాయించాలని నిర్ణయించింది. గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు పెట్టుకునేందుకు స్వయం సహాయ సంఘాలకు రెండున్నర లక్షల వరకూ రుణం మంజూరు చేయనున్నారు. ఈ ధనంతో ఈ సేవ కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తారు కాబట్టి.. ఆ కేంద్రాలకు అవసరమైన స్థలం కూడా ప్రభుత్వ భవనాలలోనే లభ్యతను బట్టి కేటాయించే అవకాశం ఉంది. ఇంటర్ పాసైన వారిని ఆపరేటర్లుగా పని చేసేందుకు శిక్షణ ఇప్పిస్తారు. మీ సేవ అధికారుల పర్యవేక్షణలో ఇవి పని చేస్తాయి. మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ఆగస్టు 15నాటికి గ్రామాల్లో మీసేవ కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. మహిళల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవల మహిళాశక్తి క్యాంటీన్లను కూడా ప్రారంభించారు. నే ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ పర్యటనలో రేవంత్ రెడ్డి మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు. మహిళా సంఘాలకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రేవంత్ సర్కార్ క్యాంటీన్ విస్తీర్ణంకు అనుగుణంగా ఒక్కోదాంట్లో ఐదు నుంచి 20 మంది సభ్యులు పనిచేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆసక్తి, కష్టపడే తత్వం కలి గిన 50 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేశారు. శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పుడు మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు కేటాయిస్తూండటంతో.. మహిళలు పెద్ద ఎత్తున ఆర్థికంగా నిలబడే అవకాశం కలుగుతోంది.

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ పక్రియ

**హైదరాబాద్:** రాష్ట్రంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ పక్రియకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. జులై 4 నుంచి 8వ తేదీ వరకు టీజీపీఎస్సీ కార్యాలయంలో ఎంపిక చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేదీ నుంచి

8 వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పక్రియ ప్రారంభమవుతుందన్నారు. జులై 3వ తేదీ నుంచి ఆప్షన్స్‌కు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. గతేడాది జులై నెలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి రాత పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను హైదరాబాద్‌లోని రెండు కేంద్రాల్లో నిర్వహించారు. క్లాస్–ఏలో 170, క్లాస్–బీలో 15 ఉద్యోగాలకు 1,172 మంది దరఖాస్తు చేసుకొన్నారు. క్లాస్–ఏ ఉద్యోగాలకు ఉదయం పేపర్–1 పరీక్షకు 835 మంది హాజరయ్యారు. పేపర్–2ను 810 మంది రాశారు. క్లాస్–బీ ఉద్యోగాల నియామక పరీక్షకు 103 మంది హాజరయ్యారు.


వేగుచుక్క
TELUGU DAILY NEWS


# బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పై అక్రమ కేసు ఎత్తి వేయాలి.

**స్థానిక సిఐ,ఎస్సై కుట్ర పూరితంగా కేసు బనాయించి నోటీసు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం. బిఎల్ పి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్. సిద్దిరాములు.**

**వేగుచుక్క న్యూస్, నిజమాబాద్, జూన్ 29:**

బిఎల్ ఎఫ్,రాష్ట్ర కన్వినర్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు దండి వెంకట్ పై పోలీసులు తప్పుడు కేసులు పెట్టడం కుట్ర పూరితమైనదని బిఎల్ పి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్. సిద్దిరాములు అన్నారు. సిద్దిరాములు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.నైతికంగా బహుజన ఉద్యమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు, మరికొంతమంది ప్రజా వ్యతిరేకులు కలిసి పన్నిన కుట్ర లో భాగంగానే అక్రమ కేసులు పెట్టారు తప్ప మరోక్కటి కాదు అని అన్నారు. ప్రజా సమస్యలప్తై బహుజన ఉద్యమం లో రాజీలేని పోరాటం చేస్తూన్న దండి వెంకట్ కార్మిక. ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు నడుపుతున్న నాయకత్వంపై గిట్టని దోపిడిదారులు, పోలీస్ వ్యవస్థ కావాలని వలపన్ని ఈ విధంగా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని పోలీస్ ఉన్నతాధికారులైన రాష్ట్ర డిజిపి, నిజామాబాద్ పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకుపోతాం అన్నారు. అక్రమంగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా తాము పోరాడుతాం అన్నారు.



# మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మృతి.









**నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులులి**

**నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**హాజరు కానున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి.**

**ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూన్ 29**

గత కొంత కాలంగా అస్వస్థతతో బాధపడుతున్న మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్
గుండెపోటుకు గురై హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన పార్థీవదేహాన్ని సాయంత్రం సమయంలో నిజామాబాద్ కు తరలించారు. డీ.శ్రీనివాస్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు, ఆయా సంఘాల ప్రతినిధులు సంతాపం ప్రకటించారు. నిజామాబాద్ లోని ప్రగతి నగర్ లో గల నివాసంలో డీ.శ్రీనివాస్ పార్థీవ దేహాన్ని సందర్శనార్థం ఉంచగా, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ తదితరులు డీఎస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారులైన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ లను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

**ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నేడు అంత్యక్రియలు**

సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన డీ.శ్రీనివాస్ అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని డీ.శ్రీనివాస్ కుటుంబీకులకు చెందిన స్థలంలో ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు ప్రగతి నగర్ లోని డీఎస్ నివాసం నుండి అంతిమ యాత్ర ప్రారంభం అవుతుందని ఆయన సన్నిహితులు తెలిపారు. అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా సీ.పీతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అంత్యక్రియలు నిర్వహించే స్థలాన్ని సైతం కలెక్టర్ సందర్శించి, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తో పాటు ఇతర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు హాజరుకానున్న నేపథ్యంలో కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యింది.

# నలందలో ఘనంగా "ఆరంభ్" వేడుకలు.

**ఆటపాటలతో అలరించిన విద్యార్థులు.**

**పాల్గొన్న యాజమాన్యం ప్రసాద్, సాగర్.**











**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, జూన్ 29**

పట్టణంలోని మామిడిపల్లి లో గల నలంద హైస్కూల్లో శనివారం ఫ్రెషర్స్ పార్టీ,( ఆరంబ్ ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరంలో భాగంగా పాఠశాలలో నూతనంగా జాయిన్ అయిన విద్యార్థిని విద్యార్థులను పుష్ప గుచ్చాలతో పాఠశాలలోకి ఆహ్వానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా తమ నృత్యాలతో పాటలతో,ఆటలతో అలరించారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులు రంగు రంగుల దుస్తులు ధరించి వేదిక మీద సందడి చేశారు.
ఈ కార్యక్రమంలో నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి ఆరాంబ్(ఫ్రెషర్స్ పార్టీ)శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం కూడా మునుపటిలాగే విద్యార్థులందరూ చాలా కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకే కాకుండా విద్యాసంస్థకు కూడా మంచి పేరు తీసుకొచ్చే విధంగా కష్టపడాలని తెలియజేశారు. కార్యక్రమం చివర్లో కేక్ కట్ చేసి నూతన విద్యార్థిని విద్యార్థులకు చాలా ఘనంగా ఆహ్వానాన్ని పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## పూర్తి కావస్తున్న హరిహరవీరమల్లు

పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడికల్ చిత్రం 'హరిహర వీరమల్లు' 'ధర్మం కోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. తొలుత ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఆయన మరో చిత్రంతో బిజీగా ఉండటం వల్ల ఆయన పర్యవేక్షణలో జ్యోతి కృష్ణ సినిమాను పూర్తి చేయనున్నారు. మెగా సూర్య మూవీస్ పతాకంపై ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన గ్లింప్స్ టీజర్స్, పోస్టర్స్ విపరీతంగా సినిమాకు హైప్ ఇచ్చాయి. సినిమా ఆగిపోయిందని, షూటింగ్ జరగడం లేదని ఎన్ని ప్రచారాలు జరిగినా సినిమాకు క్రేజ్ మాత్రం తగ్గలేదు. నెగటివ్‌గా పబ్లిసిటీ జరిగిన ప్రతిసారీ చిత్రం బృందం అప్‌డేట్ ఇస్తూనే ఉంది. ఇప్పటికే ఈ చిత్రం 50 శాతానికి పైగా చిత్రీకరణ పూర్తయింది. పవన్ కల్యాణ్ చేయాల్సింది 20 నుంచి 25 రోజులు మాత్రమే. తాజాగా ఈ చిత్రం గురించి నిర్మాత ఎ.ఎంరత్నం లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చారు. ఓ మీడియాతో మాట్లాడిన ఆయన సినిమా విశేషాలను వెల్లడించారు. 'పవన్ కల్యాణ్ షూటింగ్ చాలావరకూ పూర్తయింది. ఇంకో 20-25 రోజులు ఆయన షూటింగ్ చేస్తే సినిమా పూర్తవుతుంది. అది కూడా ఆయన వీలునుబట్టి త్వరలోనే పూర్తి చేసే ఎ÷-లాన్ చేస్తున్నారు.



# మహాభారత పాత్రల వక్రీకరణ





సినిమాల్లో కొన్నిసార్లు లాజిక్ ఉండదు. లాజిక్ లేకుండా కథలు సాగుతాయి. అయితే పురాణాల నుంచి తీసుకున్న కథల విషయంలోనూ ఇదే జరుగుతోంది. కల్కి విషయంలోనూ ఇదే జరిగింది. ఈ సినిమా తీయడానికి తనకి భారతీయ పురాణాలు స్ఫూర్తి అని చెప్పారు దర్శకుడు నాగ్ అశ్విన్ పలు సందర్భాల్లో. ఈ సినిమా కథ మొదలవడం ద్వాపరయుగంలో మహాభారత సంగ్రామం అయిన తరువాత శ్రీకృష్ణుడు, అశ్వద్ధామకి శాపం ఇస్తాడు. అలాగే అశ్వద్ధామ చేసిన పాపం పోవాలంటే కలియుగంలో కల్కిగా పుడతాను, అప్పుడు నువ్వు ఆ బిడ్డని కాపాడాలి అని కూడా చెప్తాడు కృష్ణుడు. ఇక కథ కలియుగంకి వస్తుంది. దీపికా పదుకోన్ గర్భంలో పెరుగుతున్న బిడ్డ కల్కి అవతారమని అశ్వద్ధామ (అమితాబ్ బచ్చన్) ఆ బిడ్డని కాపాడటానికి సర్వప్రయత్నం చేస్తూ ఉంటాడు. చివర్లో విలన్స్ పైచేయిగా అనిపించినప్పుడు భైరవ పాత్రలో వున్న ప్రభాస్‌ని కర్ణుడిగా చూపించి, అశ్వద్ధామకి సహాయం చెయ్యడానికి వస్తాడు. అదే సమయం లో కురుక్షేత్ర యుద్ధంలో కర్ణుడితో యుద్ధం చేస్తున్న అర్జునుడు కర్ణుడు ధాటికి తట్టుకోలేక అతని రథం కొంచెం వెనక్కి వెళుతుంది, ఎందుకంటే కర్ణుడి ప్రభావం తట్టుకోలేక అర్జునుడు వెనకడుగు వేసినట్టుగా చూపిస్తారు. ఈ సినిమా చూసి బయటకి వచ్చిన ప్రేక్షకులకి మాత్రం ఇది మింగుడు పడటం లేదు. ఎందుకంటే కర్ణుడు, అశ్వద్ధామ ఎక్కడ స్నేహం కలిపారు, ఏ భారతంలో చెప్పారు? అలాగే అర్జునుడిపై కర్ణుడిని గొప్ప వీరుడుగా చూపించాడు. ఇది కూడా భారతంలో ఎక్కడ వుంది? మరి ఏ పురాణాలు నాగ్ అశ్విన్ చదివారు అని బయటకి వచ్చిన ప్రేక్షకులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. మహాభారతంలో కర్ణుడు గొప్ప వీరుడే, కానీ అర్జునుడి కన్నా కాదు. కర్ణుడు ఎంత గొప్ప దానాలు చేసినా, గొప్ప వీరుడైనా అధర్మంవైపు వుండి యుద్ధం చేశాడు. అలాగే అర్జునుడి చేతిలో కురుక్షేత్రం కన్నా ముందు చాలాసార్లు ఓడిపోయాడు. అనేక సందర్భాల్లో కర్ణుడిపై అర్జునుడిదే పైచేయి అవుతుందన్నది మహాహభారత కథ. కర్ణుడు ఓడిపోతూ ఉంటాడు, అంతేకానీ కర్ణుడు ఎప్పుడూ గెలవలేకపోయాడు. ఇక కర్ణుడికి గురువైన ద్రోణాచార్యుడుపై కూడా గురుభక్తి లేదు. ఎన్నోసార్లు ద్రోణాచార్యుడుని అధిక్షేపించాడు కర్ణుడు, అశ్వద్ధామకి కూడా అందుకే కర్ణుడు అంటే పడదు. కర్ణుడు మాటలు విని దుర్యోధనుడు పాడైపోతున్నాడు అని అశ్వద్ధామ కూడా ఎన్నోసార్లు హెచ్చరించాడు. అందువలన అశ్వద్ధామకి, కర్ణుడికి స్నేహం ఎక్కడా వున్నట్టుగా భారతంలో లేదు. అశ్వద్ధామకి పాండవులపై కోపం ఎప్పుడు వచ్చిందంటే, తన తండ్రి ద్రోణాచార్యుడని అన్యాయంగా చంపారని అతను భావించాడు. దృష్టద్యుమ్నుడు కత్తితో ద్రోణాచార్యుడు తల నరుకుతాడు, అది చూసి అశ్వద్ధామ పగ పెంచుకుంటాడు. అయితే ఎక్కడా కూడా కర్ణుడికి, అశ్వద్ధామకి స్నేహం ఉందని మాత్రం చెప్పలేదు. అలాగే అర్జునుడు కన్నా కర్ణుడు ఎందులోనూ సమానుడు కాదు. మరి నాగ్ అశ్విన్ ఎక్కడ పురాణాలూ చదివాడో అర్ధం కావటం లేదని ప్రేక్షకులు తలలు పట్టుకుంటున్నారు. అర్జునుడిపై కర్ణుడిని ధీరోదాత్తముగా చూపించడం ప్రేక్షకులకి ఒక పట్టాన మింగుడు పడటం లేదు.

### కల్కి పార్ట్-2 కోసం వేచిచూస్తున్నా: తలైవా




అద్భుతంగా ఉందటంటూ నాగార్జున కితాబు

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాపై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను ఉద్దేశిస్తూ అగ్ర కథానాయకులు రజనీకాంత్,నాగార్జున పోస్ట్‌లు పెట్టారు. చాలా అరుదుగా సినిమా విషయాలపై పోస్ట్ పెట్టే రజనీ 'కల్కి' చిత్రబృందంపై ప్రశంసలు కురిపించడంతో ప్రభాస్ అభిమానులు సంబరపడుతున్నారు. కల్కి' అద్భుతంగా ఉంది. ఇండియన్ సినిమాను నాగ్‌అశ్విన్ మరో స్థాయికి తీసుకెళ్లారు. ఇందులో నటించిన వారికి, ఈ సినిమా కోసం పనిచేసిన అందరికీ శుభాకాంక్షలు. దీని రెండోభాగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని రజనీకాంత్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ రిప్లై ఇస్తూ.. మాటలు రావడం లేదన్నారు.

## ఆ శుభవార్త ముందే పంచుకుంటా: విక్కీ కౌశల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ప్రెగ్నెంట్ అంటూ కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై ఆమె భర్త విక్కీ కౌశల్ స్పందించారు. తన కొత్త చిత్రం ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ రూమర్ గురించి మాట్లాడారు. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అని చెప్పారు. ఇక పెళ్లి తర్వాత తనలో వచ్చిన మార్పులపై విక్కీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పెళ్లి తర్వాత ప్రతిఒక్కరిలో మార్పు వస్తుంది. మరో వ్యక్తితో కలిసి జీవితాన్ని ప్రారంభించడం చాలా పెద్ద విషయం. అప్పటివరకు మన కోసం ఆలోచిస్తాం.. వివాహం అనంతరం ఇద్దరి గురించి ఆలోచించాలి. ప్రతీ నిర్ణయం ఇద్దరికీ అనుగుణంగా తీసుకోవాలి. నా 36 ఏళ్ల జీవితంలో మొదటి 33 ఏళ్ల కంటే గత రెండున్నరేళ్లలోనే ఎంతో ఉన్నతంగా ఆలోచించడం ప్రారంభించాను. వివాహం తర్వాత ఎన్నో విషయాల్లో మార్పు వచ్చింది' అని చెప్పారు. కత్రినా - విక్కీలు 2021డిసెంబర్‌లో ఒక్కటైన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ త్వరలోనే 'బ్యాడ్ న్యూజ్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆనంద్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రీ, అమీ విర్క్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. వాస్తవిక సంఘటనల ఆధారంగా రానున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ జులై 19న ప్రేక్షకుల ముందుకురానుంది.





## నా పెళ్లికి రండి సార్

### మోడీని ఆహ్వానించిన వరలక్ష్మి శరత్ కుమార్



ప్రధాని మోదీని పెళ్లికి ఆహ్వానించారు నటి వరలక్ష్మీశరత్‌కుమార్. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా వరలక్ష్మి టాలీవుడ్, కోలీవుడ్ ప్రముఖులను తన పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే సినీ ప్రముఖులను ఆమె స్వయంగా వెళ్లి పిలిచారు. తాజాగా కుటుంబ సమేతంగా వెళ్లి ప్రధానిని ఆహ్వానించారు. ఈ ఫొటోలను వరలక్ష్మి ఎక్స్‌లో షేర్ చేస్తూ మోదీకి థ్యాంక్స్ చెప్పారు. ప్రధానిని కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన బిజీ షెడ్యూల్‌లో కూడా తమతో మంచి సమయం గడిపినట్లు తెలిపారు. చాలా గౌరవంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్‌కు కూడా ఆమె ధన్యవాదాలు చెప్పారు. సీనియర్ నటుడు శరత్‌కుమార్ కుమార్తెగా వెండితెరకు పరిచయమైనా తన వైవిధ్యమైన నటన, విలన్ పాత్రలతో వరలక్ష్మి ఆకట్టుకుంటున్నారు. ప్రముఖ గ్యాలరిస్ట్ నికోలయ్ సచ్‌దేవ్‌తో త్వరలోనే పెళ్లి పీట లెక్కబోతున్నారు. దాదాపు ఏడేళ్లు ప్రేమించుకున్న వీళ్లిద్దరూ ఇటీవలే నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లి సింపుల్‌గా చేసుకుంటున్నా రిసెప్షన్ మాత్రం చెన్నైలో గ్రాండ్‌గా చేసుకోనున్నట్లు తెలుస్తోంది.

## జెట్ ఫైటర్ అవ్వాలనుకున్న హీరోయిన్!

ఫిట్ నెస్ ఫ్రీక్ దిశా పటానీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్.. టాలీవుడ్..కో లీవుడ్ అంటూ మూడు భాషల్ని దున్నస్తుంది. ఇటీవలే %-%కల్కి 2898%-% తో పాన్ ఇండియా వరల్డ్ లోకి అడుగు పెట్టింది. అమ్మడికి తొలి పాన్ ఇండియా సినిమా మంచి ఐటెంటిటీని తెచ్చి పెట్టింది. తదుపరి %-%కంగువా%-%తోనే అలరించడానికి రెడీ అవుతోంది. ఇందులో సూర్య సరసన నటించడంతో! సౌత్ లో దిశ రేంజ్ మారిపోతుంది? అన్న అంచనాలు ఏర్పడుతున్నాయి.అటు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. కెరీర్ పరంగా ఎలాంటి ఢోకా లేదు. మునుపటి కంటే రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుంది. అయితే సినిమాల్లోకి రావడం వల్ల తన డ్రీమ్ ని మాత్రం త్యాగం చేయాల్సి వచ్చిందని తెలిపింది. సినిమాల్లో నటించాలని ఎప్పుడూ అనుకోలేదుట. అనుకోకుండా ఈ రంగం వైపు వచ్చినట్లు తెలిసింది. ఇంట్లో అంతా ప్రభుత్వ ఉద్యోగులు అట. తండ్రి పోలీస్ అధికారి కాగా, తల్లి హెల్త్ డిపార్ట్ మెంట్ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్నారుట.ఇక బ్రదర్ లెఫ్ట్ నెంట్ కల్నల్. అతడి స్ఫూర్తితోనే దిశ కూడా దేశ సేవలో భాగమవ్వాలనుకుందిట. దీనిలో భాగంగా ఆర్మీలో ఫైటర్ జెట్ లను నడిపే పైలెట్ అవ్వాలనుకుందిట. అందుకు అవసరమైన శిక్షణ కూడా తీసుకుందిట. అలాగే రాత పరీక్షకు సంబంధించి సన్నధం కూడా అయిందిట. కానీ కెరీర్ తాను అనుకు న్నట్లు జరగకపోవడంతో నటిగా మారాల్సి వచ్చిందని తెలిపింది.తానంత ఫిట్ గా ఉండటానికి కారణంగా చిన్నప్పటి నుంచి ఉన్న క్రమ శిక్షణ కారణం అంటోంది. క్రమం తప్పకుండా ఫిటెనెస్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతోనే దేశం మీద కూడా ప్రేమ పెరిగిందిట. అలా పుట్టిన ఆలోచన ఫైటర్ జెట్. కానీ నటి అవ్వడంతో ఆ డ్రీమ్ ని త్యాగం చేయాల్సి వచ్చిందని తెలిపింది.